# విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 09 మార్చి 2024 8 పేజీలు


## టీడీపీ-జనసేనలో మారుతున్న సమీకరణలు

- టీడీపీ దర్శి సమన్వయకర్తగా రవికుమార్
- జనసేన చీరాల సమన్వయకర్తగా రాజీనామా చేసిన ఆమంచి స్వాములు
- జిల్లాలో జనసేనకు ఒక స్థానం కేటాయించే అవకాశం
- టీడీపీ, జనసేన కూటమిలో బీజేపి కలిస్తే మళ్లీ మారే అవకాశం

**విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :** తెలుగుగుదేశం పార్టీ జనసేన కూటమిలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. జనసేన చీరాల నియోజకవర్గం సమన్వయకర్తగా ఉన్న ఆమంచి స్వాములు ఆ పదవికి రాజీనామా చేయగా తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గం సమన్వయకర్తగా గోరంట్ల రవికుమార్‌ను తెలుగుదేశం పార్టీ నియమించింది. జిల్లాలో జనసేన పార్టీకి కూటమిలో ఒకసీటు కేటాయించే అవకాశం ఉన్న నేపథ్యంలో నిన్న మొన్నటి వరకు దర్శి నియోజకవర్గం కేటాయిస్తారన్న ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆ నియోజకవర్గానికి గోరంట్ల రవికుమార్‌ను సమన్వయకర్తగా ప్రకటించడంతో జనసేనకు దర్శి కాకుండా మరో నియోజకవర్గం కేటాయిస్తారన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇదే క్రమంలో చీరాల నుంచి జనసేన తరపున ఇన్‌చార్జిగా ఉన్న ఆమంచి స్వాములు కూడా రాజీనామా చేశారు. కూటమిలో ఉన్న జనసేన, తెలుగుదేశం ఉమ్మడి జిల్లాలోని రెండు నియోజకవర్గాల నుంచి ఒక రాజీనామా చేయడం మరొకరిని కొత్తగా నియమించడం వలన జిల్లాలో జనసేనకు ఏ నియోజకవర్గం

టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రవికుమార్

కేటాయిస్తారన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇదిలా ఉంటే గత రెండు రోజుల నుంచి టీడీపీ, జనసేనతో పాటు బీజేపీ కూడా కలిసి పనిచేసేందుకు మార్గం సుగుమమైంది. బీజేపీ కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ఎంపీ స్థానాలు, 10 ఎమ్మెల్యేల స్థానాలను డిమాండ్ చేస్తున్న విషయం విదితమే. అదే జరిగితే ఎంపీ లేద ఎమ్మెల్యే స్థానాన్ని జిల్లాలో ఏదో ఒక నియోజకవర్గం కావాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తారన్న ప్రశ్నలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పొత్తులు, కూటములతో రాజకీయం వేడెక్కింది. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే ఒంగోలు, కనిగిరి, సంతనూతలపాడు, కొండేపి, యర్రగొండపాలెం నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులను మొదటి జాబితాలో ఖరారు చేసింది. ఇక దర్శి, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల అభ్యర్థులను ఇంకా ఖరారు చేయలేదు. అయితే మొదటి నుంచి జనసేనకు దర్శి నియోజకవర్గాన్ని కేటాయించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరిగింది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ తరపున దర్శి నియోజకవర్గానికి సమన్వయక్తగా గోరంట్ల రవిని ప్రకటించిన నేపథ్యంలో జనసేన మరో నియోజకవర్గం కోరుకుంటుందా లేక తాత్కాలికంగానే తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిగానే నియమించారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

### బీఎంఆర్ సంస్థల చైర్మన్ శంకర్రావు

**విశాలాంధ్ర -ఒంగోలు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా కళావేదిక ఆంధ్రప్రదేశ్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద గల ఆర్డీవో ఆఫీసు ప్రాంగణంలో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో మేలుకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ప్రజా కళావేదిక గాయకులు మహిళా చైతన్యవంత గీతాలు ఆలపించిన అనంతరం దుద్దుకూరు గ్రామ కోలాటం వారిచే కోలాటం ప్రదర్శన జరిగింది. తదుపరి సభా కార్యక్రమాన్ని ప్రజా కళావేదిక కార్యదర్శి వేల్లంపల్లి ఆంజనేయులు సభకు అధ్యక్షత వహించగా ఈ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఎంఆర్ సంస్థల చైర్మన్ శంకర్రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. మరో అతిథి వీరవల్లి రుద్రయ్య మాట్లాడుతూ మహిళలు ప్రజా కళలను నేర్చుకుని ప్రదర్శనలు ఇవ్వవలసిన అవసరం నేటి సమాజంలో ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సభలో పాటలు, ప్రదర్శన, నూతలపాటి చంద్ర హాస్యపు వల్లరి, అనంతరం ప్రముఖ కోలాటం మాస్టర్ నందవరపు జాన్ సాహెబ్‌కి ఆత్మీయ సన్మానం ఘనంగా జరిగింది. బొమ్మరిల్లు పి రాజ్యలక్ష్మి, డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, బందెల ప్రసాద్, అరుణోదయ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాజంలో ఉత్తమ సేవలు అందించిన పలువురు మహిళలకు సత్కారాలు అందించారు.

## పింఛను రూ.6 వేలు ఇవ్వాలి

### జెల్ది భాగ్య శ్రీధర్ డిమాండ్

**విశాలాంధ్ర - బాపట్లటౌన్ :** వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు కనీసం రూ.200 చొప్పున నెలకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్యశ్రీధర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శ్రీధర్ మాట్లాడుతూ పింఛనుదారులకు నెలకు రూ.4 వేలు ఇస్తామని తెలుగుదేశం పార్టీ ప్రకటించడం అభినందించదగ్గ విషయమన్నారు. అయితే వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు నెల మొత్తం రూ.4 వేలతో గడపటం సాధ్యపడదన్నారు. నేడు పెరుగుతున్న ధరల నేపథ్యంలో నెలకు రూ.6 వేలు ఇస్తేనే వారి కనీస అవసరాలకు, మందులు కొనుగోలు, వైద్య ఖర్చులకు ఉపయోగపడతాయని వెల్లడించారు. అదేవిధంగా అర్హత కలిగిన భార్యాభర్తల ఇరువురికి పెన్షన్ అందించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, గీత కార్మికులు, ముఠా కార్మికులు ఇలా ఆయా రంగాలలో పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకునే క్రమంలో వారు 50 సంవత్సరాలకే వృద్ధాప్యంలోకి వస్తున్నారన్నారు.

## బాపట్ల ఎంపీ సీటు వలసవాదులకేనా!

- రెండు దశాబ్దాలుగా స్థానికులకు కేటాయించని ప్రధాన పార్టీలు
- గెలిచిన తరువాత కనీసం దర్శనం కరువు
- స్థానికులకే ఈసారి మా ఓటు అంటూ ప్రజల్లో చైతన్యం

**విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల :** బాపట్ల పార్లమెంట్ స్థానంకు సుమారు గత రెండు దశాబ్దాలుగా వలసవాదులకే ప్రధాన రాజకీయ పార్టీలు టికెట్ కేటాయించి స్థానిక నాయకులపై కపట ప్రేమ చూపిస్తున్నారు. ఎంపీగా గెలిచిన తరువాత స్థానికంగా ఉండే దాఖలాలు లేదు. బాపట్ల ఎంపీగా గెలిచిన ఏ ఒక్కరూ కూడా కనీసం చుట్టం చూపుగా కూడా కంటికి కనపించని పరిస్థితి నెలకొందని పార్లమెంట్ వ్యాప్తంగా ఓటర్లలో చర్చ జరుగుతుంది. ఎన్నికలకు కొన్ని నెలల ముందు హడావుడిగా రావటం నాలుగైదు కార్యాక్రమాలు చేయటం మమ అనిపించి టికెట్ తెచ్చుకుని గెలిచి వెళ్లిపోవటం పరిపాటిగా మారింది. మరికొంతమంది పేరు ప్రకటించేత వరకు కూడా ఏవరిని కేటాయిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందంటే అతిశయోక్తి కాదు.

– బాపట్ల పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వేమూరు, రేపల్లె, బాపట్ల, చీరాల, పర్చూరు, సంతనూతలపాడు. వీటిలో వేమూరు, సంతనూతలపాడు ఎస్సీ రిజర్వ్ స్థానాలు. బాపట్ల పార్లమెంట్ స్థానం కూడా ఎస్సీ రిజర్వ్ కావటంతో ఆయా పార్టీలు స్థానికులను మరిచి సింపతి పేరుతో, ఆర్థిక స్థితిమంతులంటూ వలసవాదులకు టికెట్ కేటాయించి స్థానికంగా ఎన్నో ఏళ్లగా పార్టీలను నమ్ముకున్న నిస్వార్థ

నాయకులను పక్కన పెట్టడం ప్రతిసారి జరుగుతుంది. 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శ్రీరాంమాల్యాద్రికి టికెట్ కేటాయిస్తే గెలిచిన తరువాత స్థానికంగా ఉండకపోవటం వలనే 2019 ఎన్నికల్లో ఓటమి చెందారని ప్రజల నుంచి వ్యక్తం అవుతుంది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధినేత ప్రస్తుత సీఎం జగన్మోహన్‌రెడ్డి సామాన్యుడు అంటూ నందింగం సురేష్‌కు టికెట్ కేటాయిస్తే కనీసం చుట్టం చూపుకు కూడా అతని మోహం పార్లమెంట్ ప్రజలకు చూడలేదనే చర్చ ప్రజల్లో ఉంది. ఓట్లు వేసిన పార్లమెంట్ పరిధిలోని అభివృద్ధి సంగతి పక్కన పెడితే కనీసం అందుబాటులో స్థానికంగా ఉన్న నాయకులకు టికెట్ కేటాయిస్తే ఏదైనా సమస్యలో ఉన్న వ్యక్తికి మాట సాయమైనా చేసే అవకాశం ఉంటుందని ఎన్నికల ప్రజల భావన. వలసవాదులు స్థానికేతరులకే టికెట్ కేటాయించటం వలన బాపట్ల ఎంపీ అనే వ్యక్తిని టీవీల్లో సామాజిక మాధ్యమాల్లో, గూగుల్‌లో వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

– మరో కొన్ని రోజుల్లో బాపట్ల ఎంపీ స్థానానికి అభ్యర్థులు ప్రకటించే ప్రధాన రాజకీయ పార్టీలు స్థానికేతరులు, వలసవాదులకు కాకుండా ఏ పార్టీ అయితే స్థానికులకు కేటాయిస్తే వారికే మా ఓటు అంటూ ఓటర్లు నుంచి అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇటీవల కాలంలో ఓటర్లలో చైతన్యం పెరిగటంతో స్థానికేతరులకు స్వస్తి పలికి స్థానికంగా ఉండే నాయకులను గెలిపించుకునే తీరుతామని కొన్ని ప్రజా సంఘాలు, దళిత సంఘాలు సైతం అల్టిమేటం జారీ చేశాయి. మరో వైపు మాల సామాజికవర్గం నేతలు బాపట్ల పార్లమెంట్‌లో అత్యధిక ఓటర్లు ఉన్న మాల సామాజిక వర్గం నాయకులకే ఎంపీ టికెట్ కేటాయించాలని ఇటీవల బాపట్ల పట్టణంలోని క్రిస్టియన్ భవన్‌లో జరిగిన మాలల సింహగర్జనలో మాల సంఘాల రాష్ట్ర నాయకులు రాజకీయ పార్టీలను కోరారు. ఈ సారి ఎన్నికలు ఇరు పార్టీలకు అతికీలకం కానున్న నేపథ్యంలో ఎంపీ స్థానం ప్రకటనలో స్థానికత తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైన ఉంది.

# జగనన్నే ముఖ్యమంత్రి

**దర్శి వైసీపీ ఇన్‌చార్జి శివప్రసాద్‌రెడ్డి**

**విశాలాంధ్ర-దర్శి :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా అని దర్శి వైసిపి ఇన్చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం దర్శి నగర పంచాయతీ పరిధిలోని ఆరో వార్డులో మన ఊరు మన శివన్న కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి రాబోవు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ప్రతి కుంబానికి లబ్ది చేకూరేవిధంగా నవరత్నాలను ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు రూపొందించారని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ నందినీలతో కలిసి ఇక్కడ ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు శివప్రసాద్ దంపతులను జిల్లా పరిషత్ చైర్మన్ వెంకయ్యములను ఘనంగా సన్మానించారు. వైసిపి నాయకులు కె.వి.రెడ్డి వెన్నపూస వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి రమణారెడ్డి పెద్దిరెడ్డి పలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధం సభను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** ఈ నెల 10వ తేదీ అద్దంకి మేదరమెట్ల వద్ద జరగనున్న సిద్ధం సభను జయప్రదం చేయాలని కనిగిరి వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం అన్నారు. శుక్రవారం మండలం గుడిపాటిపల్లి పంచాయతీలో వైసిపి కార్యకర్తలు, అభిమానులతో వారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం నుంచి సుమారు 15 వేల మంది వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని పోతున్నారని అన్నారు. ఈ సిద్ధం సభ ద్వారా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైసిపి కార్యకర్తలకు ఎన్నికలకు సంబంధించి దిశా నిర్దేశం చేయనున్నారని ఆయన తెలిపారు, వెలిగండ్ల సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ప్రతి సచివాలయం నుండి మూడు బస్సులలో కార్యకర్తలు సభకు తరలి వెళ్ళనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గుడిపాటి పల్లి నుండి కూడా భారీ సంఖ్యలో సభకు తరలిరావాలని కలిసికట్టుగా పనిచేసి సిద్ధం సభను విజయవంతం చేద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు, మండలం సేవాదళ్ అధ్యక్షుడు చెన్న కిష్టయ్య,మాజీ సర్పంచ్ ముసలయ్య, మాజీ సర్పంచి తిరుపాలు,సీనియర్ నాయకులు దండు జయరాం రెడ్డి,బత్తుల వెంకటరమణ, కృష్ణయ్య, రాఘవరెడ్డి, సైకం రాజశేఖర్ గోన రమేష్, ప్రసాదు, నతనీయులు, అహరోను, దేవదానం, కొండపోగు దేవయ్య కటికల నారయ్య గోన ఇస్రాయేలు, అదేయ్య,గోన వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి గుడిలో శివరాత్రి వేడుకలు

**విశాలాంధ్ర-పామూరు :** పట్టణంలోని కనిగిరి రోడ్డులో వెలిసి ఉన్న పురాతన గుడిలో శివరాత్రి వేడుకలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన ప్రసాదమును వితరణ చేశారు. 150 సంవత్సరములు నిజం నిర్మించిన కోనూరు వంశస్థులులైన్ కోనూరు ప్రసాద్ కుటుంబ సభ్యులు శివరాత్రి వేడుకలలో పాల్గొనగా భక్తులు హర్షించారు. ఇకనుండి పురాతన గుడికి వైభవం వచ్చే విధముగా గుడి పునర్నిర్మాణమునకు శ్రీకారం సోమవారం నుండి జరుగుతుందని భక్తులు తెలిపారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు

**ఇద్దరు మృతి, పలువురికి గాయాలు**

**విశాలాంధ్ర-త్రిపురాంతకం :** మండల పరిధిలోని జాతీయ రహదారిపై వేరువేరు చోట్ల రోడ్ ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనలలో ఇద్దరు మృతి చెందగా పలువురికి గాయాలు అయ్యాయి. మొదట త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లి దూపాడు నాగార్జున సాగర్ కాల్వ బ్రిడ్జి మధ్యలో జరిగింది. ఈ ఘటనలో వినుకొండ వైపు నుండి మార్కాపురం వెళ్తున్న బొలెరో వాహనం, తమడపల్లి గ్రామం నుండి వినుకొండ వైపు మిరప కూలీలతో వెళ్ళే బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో మార్చి కూలి గోపిదేసి గంగమ్మ 70 అక్కడికి అక్కడే మృతి చెందింది. ఎదురు ఆటో డ్రైవర్ గుంటక సాయి కి చెయ్యి విరుగగా మరికొందరు కూలీలకు స్వల్ప గాయాలు అయ్యాయి. అలాగే శ్రీనివాస నగర్ సమీపంలో జరిగిన ఘటనలో మార్కాపురం వైపు వెళ్తున్న లారీనీ అల్లూరి జిల్లా కు చింతపల్లి కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో కంచర్ల హరికృష్ణ 40 మృతి చెందగా ఏ స్వామికి స్వల్ప గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం వై పాలెం వైద్య శాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్ట్ పార్టం నిమిత్తం మృత దేహాలను ప్రభుత్వ వైద్యశాలకి తరలించారు.

# గోరంట్ల రవిని ఇన్‌చార్జిగా తొలగించాలి?

**విశాలాంధ్ర-దర్శి :** తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా హర్షిని విద్యాసంస్థల డైరెక్టర్ గోరంట్ల రవికుమార్ నియమించారు. ఆయనను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేశారు. గోరంట్ల రవికుమార్ అనర్హుడని ఆయన వెంటనే తొలగించాలని అన్నారు. నియోజకవర్గంలో ఇంచార్జ్ లేకపోయినప్పటికీ పార్టీ కార్యక్రమాలు కొనసాగించామని సీనియర్ నాయకులకు అప్పగిం చాలని అన్నారు. స్థానికేతరులను నియమిస్తారని పార్టీ కార్యకర్తలను నాయకులను నిర్ణయాలు తీసుకున్నారని ఇది ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. అధిష్టానం వెంటనే రవికుమార్ ఇన్చార్జిగా తొలగించి పార్టీ కార్యకర్తలకు నాయకులకు అదృష్టం మేరకు ఇన్చార్జిని నియమించాలని కోరారు. పొత్తుల్లో భాగంగా జనసేన పార్టీకి టికెట్ కేటాయించినప్పటికీ తెలిపారు. దర్శి నియోజకవర్గంపై చిన్న చూపు తగ్గదని 2004 నుండి అభ్యర్థుల నియామకంలో జాప్యమ్ జరుగుతూ వస్తుందని గెలుపొందలేక పోతున్నామని ఇప్పటికైనా అసెంబ్లీ అభ్యర్థిని వెంటనే ప్రకటించాలని అన్నారు. స్థానిక నాయకులకి ఇన్చార్జి బాధితులు అప్పగించాలని లేని పక్షంలో మా అన్యయ్యాని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సమన్వయకర్తలు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నియోజకవర్గ పరిశీలకులుగా జంకె, వెన్నా

**విశాలాంధ్ర-మార్కాపురం :** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు నడుం బిగించింది. అందులో భాగంగా ఆ పార్టీ జిల్లాలోని ఏడు నియోజక వర్గాలకు పార్టీ సీనియర్ నాయకులను పరిశీలకులుగా నియమించింది. మార్కాపురం నియోజకవర్గానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి, యర్రగొండపాలెం నియోజక వర్గానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డిని పరిశీలకులుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## జంకెకు అభినందనలు తెలిపిన ప్రముఖులు

**విశాలాంధ్ర-మార్కాపురం :** ఏపీఐఐసీ చైర్మన్‌గా నియమితులైన జంకె వెంకటరెడ్డిని శుక్రవారం ఉదయం అయన నివాసంలో జవహర్ లాల్ నెహ్రూ ఇన్స్టిట్యూట్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పాండిచ్చేరి)డాక్టర్ చిలుక సురేష్, వైసీపీ నాయకులు పి. శ్రీనివాస్ రెడ్డి అడ్వకేట్ చిలక ప్రదీప్ కుమార్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**విశాలాంధ్ర-కొమరోలు :** గిద్దలూరు నియోజకవర్గం పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన కొమరోలు మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీ పామూరుపల్లె గ్రామానికి చెందిన పోలా వెలుగొండారెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 35,000 రూపాయలను గిద్దలూరు టౌన్‌లోని వారి స్వగృహంలో అందజేసిన మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జునరెడి మరియు వారి వెంట కొమరోలు మండల కన్వీనర్ బోయిల్ల జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

## టీడీపీ, జనసేన నేతలను కలిసిన వెంకట్

**విశాలాంధ్ర-దర్శి :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ని మర్యాదపూర్వకంగా దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ కలిశారు. దర్శి నియోజకవర్గం జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రియాజ్ తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడిగా అనుసరించాల్సిన విధానాలపై రియాజ్‌తో సుదీర్ఘంగాగరికపాటి వెంకట్ చర్చించారు.

**దర్శి టిడిపి ఇంచార్జ్ రవిని కలిసిన వెంకట్ :**

దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా నియమితులైన హర్షిని విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్‌ని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దర్శి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో వైసీపీని ఎదుర్కొనేందుకు వ్యూహంతో తెలుగుదేశం జనసేన ఉమ్మడిగా ముందుకు వెళ్లాలని అందుకు సంపూర్ణ సహకారం అందిస్తానని జనసేన నేత గరికపాటి వెంకట్ అన్నారు. దీనికి గోరంట్ల రవి సానుకూలంగా స్పందించి గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

# ‘సిద్ధం’ సభకు ట్రాఫిక్ ఆంక్షలు ఇవే

**విశాలాంధ్ర -బాపట్ల :**

నెల్లూరు వైపు నుండి ఒంగోలు మీదుగా హైదరాబాదు వైపు వెళ్ళు భారీ వాహనాలను ఒంగోలు సౌత్ బైపాస్ నుండి సంఘమిత్ర హాస్పిటల్, కర్నూల్ రోడ్డు, చీమకుర్తి, పొదిలి దొనకొండ అద్దరోడ్డు మీదుగా హైదరాబాద్‌కు దారి మళ్ళింపు

- హైదరాబాద్ వైపు నుండి ఒంగోలు వైపుకు వచ్చు భారీ వాహనాలను సంతమాగులూరు అద్దరోడ్డు, వినుకొండ, మార్కాపురం, పొదిలి, చీమకుర్తి మీదుగా దారి మళ్ళింపు

- నెల్లూరు వైపు నుండి ఒంగోలు మీదుగా హైదరాబాదు వైపు వెళ్ళు సాధారణ వాహనాలను మేదరమెట్ల వద్ద నుండి నామ్ హైవే పై అద్దంకి, సంతమాగులూరు మీదుగా మళ్లింపు

- ఒంగోలు వైపు నుండి విశాఖపట్నం వైపు ఎన్‌హెచ్- 16 పై వెళ్ళు వాహనాలను త్రోవగుంట నుండి ఎన్ఎహ్ 216 పైకి దారి మళ్లించి చీరాల, బాపట్ల, మచిలీపట్నం మీదుగా వెళ్లాలి

- ఒంగోలు వైపు నుండి విజయవాడ, గుంటూరు వైపు ఎన్ఎహ్ 16 పై వెళ్ళు వాహనాలను త్రోవగుంట, చీరాల, బాపట్ల, పొన్నూరు మీదుగా దారి మళ్లింపు

- ఒంగోలు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళ్ళు వాహనాలను త్రోవగుంట, చీరాల, పర్చూరు మీదుగా దారి మళ్లింపు

- విశాఖపట్నం నుండి ఒంగోలు, చెన్నై వైపు వెళ్ళు వాహనాలను నర్సాపురం, మచిలీపట్నం, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా దారి మళ్లింపు

- గుంటూరు నుండి ఒంగోలు, చెన్నై వైపు వెళ్ళు వాహనాలను బుడంపాడు అద్దరోడ్డు నుండి పొన్నూరు, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా దారి మళ్లింపు

- చిలకలూరిపేట వైపు నుండి ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్ళు వాహనాలను పర్చూరు, చీరాల, త్రోవగుంట మీదుగా దారి మళ్లింపు

- 16 వ నంబర్ జాతీయ రహదారి పై మేదరమెట్ల గ్రోత్ సెంటర్ నుండి బొల్లాపల్లి టోల్ ప్లాజా వరకు ఎటువంటి వాహనాలను అనుమతించబడవు కేవలం సిద్ధం సభ ప్రాంగణానికి వచ్చు వాహనాలను మాత్రమే అనుమతిస్తారు.

- అద్దంకి నుండి నాగులపాడు, వెంకటాపురం మీదుగా జాతీయ రహదారి పైకి ఏటువంటి వాహనాలను అనుమతించబడవు

ఈ ఆంక్షలు మార్చి 10న ఆదివారం ఉదయం 10 గంటల నుండి అమలులోకి వచ్చును.

## అన్న సంతర్పణ

**విశాలాంధ్ర-దోర్నాల :** మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే యాత్రికులకు, భక్తులకు, శ్రీశైల శివ స్వాములు భక్తులు అందరికీ మహా అన్న ప్రసాద భోజనం దోర్నాల మండల రెడ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీశైలం రోడ్ లోని రెడ్ల సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శివరాత్రి పండుగల పురస్కరించుకొని మూడు రోజుల అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. దోర్నాల మండలం రెడ్డి సంఘం నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ఎస్సై కోటేశ్వరరావుకు పదోన్నతి

**విశాలాంధ్ర-కొమరోలు :** ఎస్సై కోటేశ్వరరావుకు పదోన్నతి లభించింది. కొమరోలు ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న కోటేశ్వరరావుకు సిఐగా పదోన్నతి పొందారు. నెల రోజుల క్రితమే ఎస్సై కోటేశ్వరరావు కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో గుంటూరు జిల్లాలో ఎస్సైగా విధులు నిర్వ హిస్తుండగా ఎన్నికల విధులలో భాగంగా ఎస్సై కోటేశ్వరరావు కొమరోలు కు బదిలీ అయ్యారు. కోటేశ్వరరావు కొమరోలు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధుడికి పింఛన్ పంపిణీ

**విశాలాంధ్ర-కొమరోలు :** జై భారత్ ప్రకాశం జిల్లా కొమరోలు మండలం రెడ్డిచర్ల గ్రామంలో సీమోను (105 ) అనే వృద్ధుడు సరైన వసతి లేని పక్షంలో అనారోగ్యంతో జీవనం సాగిస్తున్నారు. అది గమనించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు వృద్ధునికి బ్రతికి ఉన్నంతవరకు శాశ్వత పింఛన్ అమ్మ ఫౌండేషన్ తరపున అందిస్తామని స్థానికుల ఆధ్వర్యంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం మార్చి నెల పింఛన్ అమ్మ ఫౌండేషన్ సభ్యుడు గొంగటి నాగ శేషుడు వృద్ధుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 21 నెలలుగా వృద్ధుని పింఛన్ అందజేస్తున్నట్లు తెలిపారు. అలానే వృద్ధుని పరిస్థితిని గమనించి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పించన్ అందజేయుటకు సహకరించిన అమ్మ ఫౌండేషన్ సేవా సంస్థ టీం సభ్యుడు తాళ్లూరి వెంకటేష్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. బొర్రా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో నిస్సహాయ స్థితిలో ఎవరైనా ఉంటే అమ్మ ఫౌండేషన్ దృష్టికి తీసుకురావాలని అటువంటి వారికి అమ్మ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని తెలిపారు. అమ్మ ఫౌండేషన్ సభ్యులు, కోట వెంకటరత్నం, బలరాముడు, పప్పిశెట్టి వీరేంద్ర బాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్ కేటాయించండి

### - పఠాన్ రాజేష్

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ కేటాయించాలని జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు పఠాన్ రాజేష్ అన్నారు. శుక్రువారం ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి పట్టణంలోని అంజుమన్ కాంప్లెక్స్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ లౌకిక ప్రజాస్వామ్య పద్ధతిలో ఏదైనా రాజకీయ పార్టీ ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీనే అన్నారు. దేశంలో విద్యార్హత ఉండి విద్యాభ్యాసం పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించి నైపుణ్యాభివృద్ధి ద్వారా శిక్షణ ఇప్పించి జీతభత్యాలుగా లక్ష రూపాయలు అందించి వారికి ఉద్యోగం తప్పనిసరిగా ఇప్పించే బాధ్యత తీసుకొని దేశంలోని యువత అందరూ కూడా ఆదర్శంగా తీసుకున్న వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు. యువనేత రాహుల్ గాంధీ ఆశయాలకి నచ్చి దానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఐదు సంవత్సరాలుగా అహర్నిశలు శ్రమించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గానికి పరిశీలించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. నియోజకవర్గంలో నాకు అవకాశం కల్పిస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క నాయకు లను,కార్యకర్తలని,కలుపుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

**విశాలాంధ్ర-ముండ్లమూరు :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాలలో గల శైవ క్షేత్రాలలో శివనామస్మరణతో మారుమ్రోగాయి. వేకువజాము నుంచే శివ దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. పైగా శని త్రయోదశి కావడంతో శివాలయాలలో ఉన్న నవగ్రహాలు కూడా ప్రత్యేక పూజలు అందుకున్నాయి. శనీశ్వరుడికి తైలాభిషేకం నిర్వహించారు. పూజారులైన స్వర్ణ సుబ్బారావు శర్మ, స్వర్ణ శ్రీనివాసరావు శర్మ, స్వర్ణ నవీన్ శర్మలు శివాలయాల్లో అర్చనలు అభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో దుర్భా కుల చక్రపాణి శర్మ, త్రిపురారిబట్లచంద్రశేఖర్, త్రిపురారి పట్ల మూర్తి, త్రిపురారి బట్ల శరత్, త్రిపురారిభట్ల శ్రీరామ్ లు మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. మండలంలోని మారెళ్ళలో భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి, పసుపు గల్లు లో గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి, పులిపాడు లో గంగా అన్నపూర్ణ సమేత పూర్ణేశ్వర స్వామి, పెదరావిపాడులో భ్రమరాంబ సమేత రాజ మల్లేశ్వర స్వామి, ముండ్లమూరులో మల్లమాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. ఆలయాలకు వచ్చిన భక్తులకు స్థానం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయాలకు ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ బంకారమణమ్మ నాగిరెడ్డి, పుష్పగిరి మీనాక్షి రామాంజనేయులు, భక్తులు పాల్గొన్నారు.

### పీసీపల్లి మండలంలో...

**విశాలాంధ్ర-పీసీపల్లి :** పీసీపల్లి మండలంలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిలాడాయి. హర హర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులు శివనామస్మరణ చేస్తూ స్వామి వార్లను దర్శించుకున్నారు. అన్ని శివాలయాల్లో పంచాక్షరి మంత్రం మారుమోగింది తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని ఆ దేవదేవునికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, పాలాభిషేకాలు అమ్మవార్లకు పసుపు కుంకుమ పూజలు ప్రత్యేక అలంకరణలు అర్చకులు చేపట్టారు. మండలంలోని వెంగళాపురం సమీపంలోని శ్రీ గంగా పార్వతీ సమేత పంచలింగాలకొండ శివాలయంలో అర్చకులు గట్టుపల్లి రామకృష్ణ శర్మ, పెద అలవలపాడు ఉమా సోమేశ్వర స్వామి దేవస్థానంలో మారెళ్ళ రామకృష్ణ, పెద ఇర్లపాడు దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగా పార్వతి సమేత పంచలింగాల కొండ మల్లేశ్వర స్వామి ఆలయాల్లో ఉదయం నుంచి భక్తులకు నిత్యాన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. అనంతరం రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

### కోటప్పకొండకు తరలిన భక్తులు

**విశాలాంధ్ర - యద్దనపూడి :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవ క్షేత్రాలలో శివనామస్మరణంతో మారుమోగుతుంది. వేకు జాము నుంచి భక్తులు శివాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. భక్తులు కోటప్పకొండకు అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు. పరమశివునికి శాస్త్రోక్తంగా,అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేక కార్యక్రమాన్ని అర్చకులు నారాయణ శ్రీనివాసా చార్యులు శాస్త్రవేత్తంగా నిర్వహించారు. ఆలయాలను విద్యుదీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

### శివాలయాలకు బారులుతీరిన భక్తులు

**విశాలాంధ్ర - చీరాల రూరల్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో శివయ్యకు పూజలు నిర్వహించారు. శివాలయాలకు వేకువజాము నుండే భక్తులు శివయ్య దర్శనానికి బారులు తీరారు. చీరాల నల్లగాంధీ బొమ్మ కూడలి వద్దనున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, దేవాంగపురిలోని శ్రీ నాగలింగేశ్వర దేవస్థానం,తదితర ఆలయాలు భక్తులతో క్రిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా అభిషేక,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పేరాల శ్రీ పునుగు రామలింగేశ్వర స్వామి వారికి మూడు పూటలా అభిషేకం కార్యక్రమాన్ని అర్చకులు కారంచేటి నగేష్ కుమార్ నిర్వహించారు. లింగోద్భవ కాలంలో 108 కిలోల భస్మంతో నిర్వహించిన అభిషేకం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది. ఆలయాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. అంగ రంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, కార్యనిర్వహణాధికారి జీవిఎల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో....

**విశాలాంధ్ర-తర్లుపాడ :** మండల కేంద్రమైన తర్లపాడులో వేంచేసియున్న స్థానిక శ్రీ గంగా భవాని సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మరియు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాల్లో తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరి దేవుని దర్శించుకున్నారు. మండల పరిధి లోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో బయలుదేరి ఆలయా లకుచేరుకుని శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. అనంతరం భక్తులు పూజలు, అభిషేకాలు నిర్వహించుకుని భక్తులు వారి దైవ భక్తిని చాటుకున్నారు. ఆలయ పూజారి పవన్ శర్మ, కనుమల్లపూడి రమణాచార్యులు, సాయిలు, శాస్త్రక్తంగా, సాంప్రదాయకంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కీర్తిశేషులునేరెళ్ల శివరామయ్య కుమారులు( సింగిల్ ట్రస్ట్ చైర్మన్లు ) నేరేళ్ల వెంకటేష్ కుమార్, నేరెళ్ల కార్తీక్ లు, వారి కుటుంబీకులు నేరెళ్ల మల్లికార్జున రావు, మరియువీరభద్ర ఆలయ సింగల్ ట్రస్ట్ చైర్మన్ నేరెళ్ల సాంబశివరావు మరియు గ్రామ పెద్దలుజి శేషగిరిరావు, డి మల్లికార్జునరావు, పి జనార్దన్ రావు, కె.వి జగన్ బాబు, చిన మనకొండ సుబ్రహ్మణ్యం, పి కోటి మోహన్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కనిగిరి శివాలయాల్లో దద్దాల ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర-కనిగిరి :** కనిగిరి కొండపై వెలసి ఉన్న విజయ మార్కండేశ్వరి దేవాలయం, నందన మారేళ్లలోని బాలకోటేశ్వర స్వామి ఆలయంలో కనిగిరి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన కమిటీ సభ్యులు దద్దాలకు స్వాగతం పలికి వేదమంత్రాల పూజారులు నారాయణకు విజయం కలగాలని దీవించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లా కనిగిరి ని ప్రజలు మహా శివరాత్రి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని కోరారు. కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్,పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, దేవకీ రాజీవ్ ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**విశాలాంధ్ర-పెద్దదోర్నాల :** దోర్నాల ఎంపీడీఓ కార్యాలయం లో ప్అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కార్యాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఎంపీపీ గుమ్మ పద్మజ యల్లేష్, ఏఓ ప్రసూనా దేవి మహిళలకు వారు గౌరవంగా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, శ్రీను,ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రంగంలో విజయం సాధించాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.భారతి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఆత్మవిస్వాసం, ఆశావాహ దృక్పథంతో ముందడుగు వేసి ప్రతి రంగంలో విజయం సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.భారతి మహిళలకు పిలుపునిచ్చారు. ఈ దిశగా మహిళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆమె అన్నారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, డి.ఆర్.డి.ఎ., మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకాశం భవనంలోని స్పందన హాలులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. భారతి తోపాటు కలెక్టర్ ఎ.దినేష్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి.ఎల్.ఎస్.ఎ) కార్యదర్శి కె.శ్యాంబాబు, ఒంగోలు నగర మేయర్ శ్రీమతి, గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ అసంబద్దమైన ధోరణులను అధిగమించి నేడు మహిళలు ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు. వీరికి ప్రతి ఒక్కరూ వెన్నుదన్నుగా ఉండాలని ఆమె అన్నారు. భార్యగా, తల్లిగా, ఉద్యోగిగా వివిధ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. జిల్లాలోని 32 మంది న్యాయమూర్తుల్లో 16 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. లింగ వివక్ష చూపకుండా మహిళల ఆసక్తిని తెలుసుకొని కుటుంబం, సమాజం మద్దతుగా నిలిస్తే వారి సేవలను దేశానికి సమర్థంగా అందించగలుగుతారని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. శ్యాంబాబు మాట్లాడుతూ ఆపదలలో ఉన్న మహిళలపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా వారి సమస్యల పరిష్కారానికి డి.ఎల్.ఎస్.ఎ. అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కేసులపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్, ఎస్.పి. తోపాటు తాను సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో స్వీప్ నోడల్ ఆఫీసర్లు రవి, జ్యోతి ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ పి.డి. వ సుంధ ర, మెప్మా పి.డి. రవికుమార్, ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గోవిందమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-బేస్తవారపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చర్చిలోని మహిళలకు పుష్పగుచ్చం అందించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గుర్రం రూత్ ప్రశాంతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు. ఆరోగ్యము కాపాడుకుంటు మంచి పౌష్టికాహారం తీసుకోంటు ప్రతి రోజూ వ్యాయామం చేయాలని, బాల్య వివాహాలను అరికట్ట డానికి పిల్లలను బాగా చదివించి వారి మనసులో చదువు వైపు దృష్టి పెట్టించాలి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదు పాయలు ఉన్నాయని, మహిళలకు చదువు పై చైతన్యం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ గుర్రం జాన్ రంగయ్య, విలాసిని, సోని, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తకు సన్మానం

విశాలాంధ్ర-ఒంగోలు : సింగరాయకొండలో మసీదు వీధిలోని అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి కార్యకర్తగా పనిచేస్తున్న పిట్ల ఈశ్వరమ్మను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి తోపాటు ఐసిడిఎస్, డిఆర్డిఏ, మెప్మా పీడీలు ఘనంగా సన్మానించారు. పెద్ద కుమార్తె కీర్తన సిఏ పూర్తి చేసుకుంది. రెండో కుమార్తె డాక్టర్ నందిని ఎంబిబిఎస్ పూర్తి చేసుకొని ప్రస్తుతం కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో పీజీ చదువుతోంది. చిరు ఉద్యోగులైనా పిల్లలను కష్టపడి చదివించి ఉన్నత స్థాయికి తీసుకు వెళుతున్నారన్న భావనతో మహిళలను ప్రోత్సహించే విధంగా అంగన్వాడి కార్యకర్తను జిల్లా అధికారులు సన్మానించారు.

## జగనన్న పాలనలో మహిళలకు పెద్దపీట

విశాలాంధ్ర-దొనకొండ: జగనన్న పాలనలో మహిళలకు పెద్ద పీట వేసి వారి జీవనోభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ పేర్కొన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఏపీఎం జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా డ్వాక్రా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆడ పిల్లలను బాగా చదివించాలని, చిన్న వయస్సులో వివాహాలు చేయవద్దంటూ ఐసీడీఎస్ సీడీపీఓ భారతి తెలిపారు. స్త్రీ వివక్షను అరికట్టేందుకు కఠినమైన చట్టాలు తేవాలని సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళలను శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఓ దావూద్, వీఓఏలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరించిన...తాటిపత్రి

విశాలాంధ్ర-పెద్దారవీడు : వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా తాటిపత్రి చంద్రశేఖర్ మాట చెప్పాడంటే ... చేస్తారు అంతే .. చంద్రశేఖర్ నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నీటి సమస్యపై ప్రధాన ఫోకస్ పెట్టారు. ఎలాగైనా ఈ ప్రాంతం వాసుల నీటి కష్టాలు తీర్చాలని సంకల్పంతో నా సొంత నిధులతో శాశ్వత పరిష్కారం చూపిస్తానని నియోజకవర్గ ప్రజలకు ఖచ్చిత మైన హామీ ఇచ్చారు. పెద్దారవీడు మండలంలోని గొబ్బూరు గ్రామంలో గుక్కెడు నీటి కోసం ఎన్ని కష్టాలో ఉన్న గ్రామస్తులు నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడి నివారణకు నీటి బోర్‌ను ఏర్పాటు చేయవలసిందిగా ఎర్రగొండపాలెం వైసీపీ ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌ని మండల వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు కోరగా వెంటనే స్పందించిన ఆయన ఎంపీపీ నిధులతో బోర్ వెయ్యామన్ని వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డికు తెలియజేశారు. గొబ్బూరులో నీటి బోర్ వేసి వైస్ ఎంపీపీ గుండారెడ్డి ప్రారంభిం చారు. గుండారెడ్డి గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని బోర్ వేయించి పరిష్కరించాలని చంద్ర శేఖర్‌ను కోరగా హామీ ఇచ్చిన 2 రోజులకే మా సమస్యను పరిష్కరం చిన తాటిపత్రి చంద్రశేఖర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకొని మా పంచాయితీని మరింత అభివృద్ధి చేసుకుంటామన్నారు.

# ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన జిల్లా పోలీసులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకు గాను ప్రకాశం జిల్లా ఎస్పీ పి పరమేశ్వర రెడ్డి ఐపిఎస్ ఆదేశాల మేరకు ఒంగోలు టు టౌన్ సీఐ జగదీష్ శుక్రవారం ఒంగోలులోని గోపాల్ నగరం, కమ్మపాలెం మరియు ఇస్లాం పేట ప్రాంతాల్లో కేంద్ర పోలీసు బలగాలు (బీఎస్ఎఫ్), సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సంసిద్ధంగా సన్నద్ధంగా ఉందని, ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహిం చేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# 10న సిద్ధం మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-దొనకొండ: ఈ నెల 10వ తేది అద్దంకి దగ్గర మేదరమెట్లలో సిద్ధం మహసభను విజయవంతం చేయాలని వైసీపీ మండల ఇన్‌చార్జీ కాపా రమణారెడ్డి కోరారు. స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ముందుగా మహ శివరాత్రి పండగ శుభాకాంక్షలు మండల ప్రజలకు తెలియజేశారు. జడ్‌పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గం ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో రవాణ సౌకర్యం ఏర్పాటు చేయటం జరుగు తుందని, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, నూనె వెంకటరెడ్డి మాట్లాడిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాళ్లూరి లక్ష్మీనగేష్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి బూచేపల్లి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక యర్రబాలెం గ్రామానికి చెందిన సగినాల బూతప్ప (22) వారం క్రితం హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమకూర్చిన రూ.15 వేలను మండల ఇన్‌చార్జీ కాపా రమణారెడ్డి మృతుని కుటుంబానికి అందజేశారు. మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ గుంటు పోలయ్య, ఉప సర్పంచ్ పి.ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్ తదితరులున్నారు.

## ఎంపీపీకి సన్మానం

విశాలాంధ్ర-కొమరోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొమరోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కామోరి అమూల్యకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమరోలులోనే స్టేట్ బ్యాంకు వీధిలో ఉన్న స్త్రీ శక్తి కేంద్రంలో శుక్రవారం నిర్వాహకులు ఎంపీపీ అమూల్యతో కేక్ కట్ చేపించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ కేంద్రం నిర్వాహకులు నూర్జహాన్, బేగం, రమీజా పాల్గొన్నారు.

## 'గేరా' మృతికి ఎమ్మెల్యే ఏలూరి నివాళి

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన బీఎస్పీ మండల అధ్యక్షులు గేరా స్వరాజ్ కుమార్ తండ్రి రాజేంద్ర ప్రసాద్(60) ఆర్మీలో పనిచేస్తూ...గతనెల ఫిబ్రవరిలో పదవీ విరమణ పొందారు. అనారోగ్య కారణాల వలన శుక్రవారం మృతి చెందారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు రాజేంద్ర ప్రసాద్‌ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరివెంట పార్టీనాయకులు ఉన్నారు.

## రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్న సంతర్పణ

విశాలాంధ్ర-దోర్నాల : మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే యాత్రికులకు, భక్తులకు, శ్రీశైల శివ స్వాములు భక్తులు అందరికీ మహా అన్న ప్రసాద భోజనం దోర్నాల మండల రెడ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీశైలం రోడ్‌లోని రెడ్ల సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శివరాత్రి పండుగల పురస్కరించుకొని మూడు రోజుల పాటు, మూడు పూటలా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం రెడ్డి సంఘం నాయకులు అందరూ పాల్గొన్నారు.

## వృద్ధునికి పించను పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : జై భారత్ ప్రకాశం జిల్లా కొమరోలు మండలం రెడ్డిచర్ల గ్రామంలో సీమోను (105 సం) అనే వృద్ధుడు సరైన వసతి లేని పక్షంలో అనారోగ్యంతో జీవనం సాగిస్తున్నారు. అది గమనించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు వృద్ధునికి బ్రతికి ఉన్నంతవరకు శాశ్వత పించన్ అమ్మ ఫౌండేషన్ తరపున అందిస్తామని స్థానికుల ఆధ్వర్యంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం మార్చి నెల పించన్ అమ్మ ఫౌండేషన్ సభ్యుడు గొంగటి నాగ శేషుడు వృద్ధుడు ఉండే ప్రదేశానికి వెళ్లి అందజేశారు. గొంగటి శేషుడు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 21 నెలలుగా వృద్ధుని పించన్ అందజేస్తున్నట్లు తెలిపారు. అలానే వృద్ధుని పరిస్థితిని గమనించి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పించన్ అందజేయుటకు సహకరించిన అమ్మ ఫౌండేషన్ సేవా సంస్థ టీం సభ్యుడు తాళ్లూరి వెంకటేష్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. బొర్రా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో నిస్సహాయ స్థితిలో ఎవరైనా ఉంటే అమ్మ ఫౌండేషన్ దృష్టికి తీసుకురావాలని అటువంటి వారికి అమ్మ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని తెలిపారు. అమ్మ ఫౌండేషన్ సభ్యులు, కోట వెంకటరత్నం, బలరాముడు, పప్పిశెట్టి వీరేంద్ర బాబు పాల్గొన్నారు.

## సీఐగా ప్రమోషన్ పొందిన ఎస్సై కోటేశ్వరరావు

విశాలాంధ్ర-కొమరోలు : ఎస్సై కోటేశ్వరరావుకు పదోన్నతి లభించింది. కొమరోలు ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న కోటేశ్వరరావుకు సిఐగా పదోన్నతి పొందారు. నెల రోజుల క్రితమే ఎస్సై కోటేశ్వరరావు కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో గుంటూరు జిల్లాలో ఎస్సైగా విధులు నిర్వహిస్తుండగా ఎన్నికల విధులలో భాగంగా ఎస్సై కోటేశ్వరరావు కొమరోలుకు బదిలీ అయ్యారు. సీఐగా ప్రమోషన్ పొందిన ఎస్సై కోటేశ్వరరావు కొమరోలు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

పీసీపల్లి

ముండ్లమూరు

తాళ్లూరు

ముండ్లమూరు

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిలాడాయి. హర హర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులు శివనామస్మరణ చేస్తూ స్వామి వార్లను దర్శించు కున్నారు. అన్ని శివాలయాల్లో పంచాక్షరి మంత్రం మారుమోగింది తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని ఆ దేవదేవునికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, పాలాభిషేకాలు అమ్మవార్లకు పసుపు కుంకుమ పూజలు ప్రత్యేక అలంకరణలు అర్చకులు చేపట్టారు. మండలంలోని వెంగళాపురం సమీపంలోని శ్రీ గంగా పార్వతీ సమేత పంచలింగాలకొండ శివాలయంలో అర్చకులు గట్టుపల్లి రామకృష్ణ శర్మ, పెద అలవలపాడు ఉమా సోమేశ్వర స్వామి దేవస్థానంలో మారెళ్ళ రామకృష్ణ, పెద ఇర్లపాడు దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగా పార్వతి సమేత పంచలింగాల కొండ మల్లేశ్వర స్వామి ఆలయాల్లో ఉదయం నుంచి భక్తులకు నిత్యాన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అనంతరం రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాలలో గల శైవ క్షేత్రాలలో శివనామస్మరణతో మారుమ్రోగాయి. వేకువజాము నుంచే శివ దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. పైగా శని త్రయోదశి కావడంతో శివాలయాలలో ఉన్న నవగ్రహాలు కూడా ప్రత్యేక పూజలు అందుకున్నాయి. శనీశ్వరుడికి తైలాభిషేకం నిర్వహించారు. పూజారులైన స్వర్ణ సుబ్బారావు శర్మ, స్వర్ణ శ్రీనివాసరావు శర్మ, స్వర్ణ నవీన్ శర్మలు శివాలయాల్లో అర్చనలు అభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో దుర్భా కుల చక్రపాణి శర్మ, త్రిపురారిబట్లచంద్రశేఖర్, త్రిపురారి పట్ల మూర్తి, త్రిపురారి బట్ల శరత్, త్రిపురారి భట్ల శ్రీరామ్‌లు మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. మండలంలోని మారెళ్లలో భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి, పసుపుగల్లులో గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి, పులిపాడులో గంగా అన్నపూర్ణ సమేత పూర్ణేశ్వర స్వామి, పెదరావిపాడులో భ్రమరాంబ సమేత రాజ మల్లేశ్వర స్వామి, ముండ్లమూరులో మల్లమాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. ఆలయా లకు వచ్చిన భక్తులకు స్థానం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయాలకు ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ బంకారమణమ్మ నాగిరెడ్డి, పుష్పగిరి మీనాక్షి రామాంజనేయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దర్శి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి గరికపాటి వెంకట్ పులిపాడు వద్దగల గంగా అన్నపూర్ణ సమేత పూర్ణేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గణపం వెంకటేశ్వరరెడ్డి, ఆలయ పూజారి ప్రసాద్ శర్మ లు గరికపాటి వెంకట్ కు స్వాగతం పలికారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులుచెల్లించారు. ఈ కార్యక్రమంలో ఏరేసి వెంకటేశ్వర రెడ్డి, పులివర్తి రమేష్, ఏరేసి పిచ్చిరెడ్డి, గణపం సుబ్బారెడ్డి, కుంటా నాగేశ్వరరావు, బోడపాటి చంద్రమౌళి, శివాపురం శ్రీనివాసరావు, వీరపనేని శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన పార్వతి సమేత త్రిపురాంతకేస్వర ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమ్రోగింది. వేకువ జామున నుండి భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వాహకులు తగు చర్యలు తీసుకున్నారు. వచ్చిన భక్తుల దాహార్తి తీర్చేందుకు, వివిధ సేవా సమితి బృందాలు ఉచిత నీటిని,మజ్జిగ అందించారు. వివిధ వర్గాల వారికి వారి సత్ర నిర్వాహకులు భోజన వసతి కల్పించారు.వైద్య శాల సిబ్బంది వచ్చిన భక్తులు ఆరోగ్య సమస్యల్లో వస్తె చికిత్స నిర్వహించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు.

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖులు

శివరాత్రి పర్వదినాన ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో ప్రకాశం జిల్లా యస్‌పి పరమేశ్వరరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా,మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వై పాలెం వైసిపి ఇంచార్జీ తాటిపర్తి చంద్ర శేకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు, త్రిపురాంతకం యం పిపీ కోట్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ పొన్నం వెంకట లక్ష్మీ మరికొందరు నాయకులు అధికారులు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది దర్శి డియస్పి అశోక్ వర్ధన్ పర్యవేక్షణలో త్రిపురాంతకం సీఐ సుబ్బారావు, యస్ ఐ సాంబ శివయ్య ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం సమయంలో నాగార్జున సాగర్ కాల్వపై కొంత మేర ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడింది. దీనికి ప్రధాన కారణం సాగర్ కాల్వపై వున్న బ్రిడ్జి ఒక వాహనం వెళ్లేందుకు వీలుండటం గమనార్హం. ఇక్కడ ప్రాతినిధ్యం వహించి గెలిచే అభ్యర్థులు శివరాత్రి సమీక్ష సమయంలో తప్ప మిగిలిన సమయాల్లో బ్రిడ్జి వుసే పట్టదు అంటూ స్థానిక ప్రజలు తమ అవేదన్ను వెళ్ళబుచ్చారు.

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలో మహా శివరాత్రి పండుగను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. ఆనంద ఆశ్రమం, చందవరం, గంగదేవిపల్లి, పెద్దగుడిపాడు, ఇండ్లచెరువు గ్రామాల్లోని శివాలయాలను భక్తులు కుటుంబ సమేతంగా దర్శించి మ్రొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ఆనంద ఆశ్రమంలో శివరాత్రి సందర్భంగా ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో పూజారి మణికంఠశర్మ విశ్వేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ దంపతులు పాల్గొని శివపార్వతులకు కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.

త్రిపురాంతకం

త్రిపురాంతకం

దొనకొండ

కొనకనమిట్ల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన కొనకనమిట్లలోని రామలింగేశ్వర ఆలయం ఎదురు రాళ్లపాడులోని సంగమేశ్వరాలయం అంబాపురంలోని శ్రీ అంబబాల త్రిపుర సుందరి దేవి ఆలయం సలనూతలలోని రామలింగేశ్వర ఆలయం బ్రాహ్మణపల్లిలోని సి విశ్వేశ్వర ఆలయం పెదరికట్ల చిన్నారి కట్ల గ్రామాల్లోని శివాలయాల్లో ఉదయం నుంచి భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు శివుని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో శివాలయాలు శివనామస్మరణతో భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమం శ్రోతలను అలరించింది. తూర్పు గంగవరం గ్రామంలోని గుంటి గంగ క్షేత్రంలో ఉన్న శివాలయం నందు బెల్లంకొండ వారి పాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి పి మధుసూదన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం దేవాలయంలో భక్తులకు ప్రసాదాలు సమకూర్చిన దాతలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు మండల సమైక్య అధ్యక్షురాలు గాలి కరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ ఆట పాటలతో ఉత్సాహంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ మహిళలు అందరూ ఆర్థికంగా ముందుకు నడవడానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల సమైక్య ఏపిఎం సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల సమైక్య సిబ్బంది మండల సమైక్య అధ్యక్షురాలు గాలి కరుణను, ఆయమ్మ చెంచురావమ్మ,సీసీ సుమలత,అకౌంటెంట్ యమునను సన్మానించారు. సిసిలు రత్న రాజు,ప్రకాష్,వెంకట శివరాం ప్రసాద్, విఒఎలు, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## అంబడిపూడిలో....

విశాలాంధ్ర - బల్లికురవ : నేడు సమాజంలో మహిళలు అన్ని రంగాలలో విశేషంగా రాణిస్తున్నారని సమాజాభివృద్ధిలో మహిళలే భావితరాలకు ఆదర్శప్రాయం కావాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రావిపాటి కాశీదేవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంబడిపూడి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకుని కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలో భార్యాభర్తలు ఇద్దరు సమానమేనని సర్దుకుని పోతేనే ఆ కుటుంబంలో సుఖ సంతోషాలతో వారి బిడ్డల భవిష్యత్తు కూడా బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ అధ్యక్షులు కాలెషా బాబు,కొండ్రగుంట శ్రీనివాస రావు,సుబ్రహ్మణ్యం, విష్ణువర్ధన్ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఆర్ అండ్ పీ ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ చీరాల ఆధ్వర్యంలో మైదానంలో ఇస్తర్ల సుభాషిణి, కే.ఆమని,కొండమ్మ,ఏసు దయమ్మ, లక్ష్మీకాంతం, నాగేశ్వరమ్మలను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి నూతన వస్త్రాలు బహూకరించారు. పోలుదాసు రామకృష్ణ, డివి సురేష్, రమేష్,వాసు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**కరణం ఆధ్వర్యంలో :** చీరాల మునిసిపల్ పరిధిలోని ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మించిన మహిళా జిమ్‌ను ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైకాపా ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్,కరణం గీతలు ప్రారంభించారు. మునిసిపల్ కార్యాలయంలో మెప్మా ఆర్ పీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**టీడీపీ కార్యాలయంలో :** స్థానిక తెదేపా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సత్కరించారు. వారికి నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజయం వెనుక మహిళా శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## మహిళలకు 33శాతం వాటా ఇవ్వాలి

విశాలాంధ్ర - చీరాల : మహిళా సాధికారత దిశగా రాజకీయాలలో రాజ్యాధికారంలో మహిళలకు 33శాతం వాటా కేటాయించాలని,అవకాశం ఇస్తే మహిళలు ఎందులోనూ తీసిపోరని 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో పేరాల నేతాజీ విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించారు. 4వ వార్డు కౌన్సిలర్ గోలి జగదీష్ మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ఒక రోజును కేటాయించుకుని వారిని గౌరవించడమే కాక ప్రతిరోజు మహిళలకు తగిన గౌరవమివ్వాలన్నారు. అనంతరం ఇరువురు కౌన్సిలర్ల సమక్షంలో మహిళా పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం నిర్వహించి చీరలను పంపిణీ చేశారు. చుండూరు కృష్ణ మూర్తి,పవని భాను చంద్ర మూర్తి,సురేష్,ప్రసాద్, అన్నం రాజు సుబ్బారావు, మణి, చంద్రమౌళి, సత్యనారాయణ, రామారావు పాల్గొన్నారు.

## క్విస్ కాలేజీ ఆఫ్ ఫార్మశీలో....

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక క్విస్ కాలేజీ అఫ్ ఫార్మసీ నందు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్ జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అని శాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ మేనేజర్ వి సుభాషిణి పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. అంతర్జాతీయంగా మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం, సాధికారత,సామాజిక మార్పుపై అవగాహన తోపాటు వీటి సాధనకోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజని అన్నారు. అనంతరం విద్యార్ధిని విద్యార్థులు రంగోలి , చిత్రలేఖనం , వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు బీ ఫార్మసీ , ఫార్మా.డి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మాన్ని ఎన్ ఎస్ ఎస్ అండ్ యూత్ ఐ ఆర్ సి ఎస్ కోర్డినేటర్ ధనమూర్తి పర్యవేక్షించారు.

## మహిళా విమోచకుడు బి.ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-ఒంగోలు: తరతరాలుగా మనువాదపు చెరలో బందీలుగా మారిన మహిళలకు స్వేచ్ఛ కల్పించిన బీఆర్ అంబేద్కర్ మహిళా విమోచకుడు అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో నాగేంద్ర మాట్లాడారు. భారతదేశంలో ఇంట బయట మహిళలు అనుభవించే హక్కులు సౌకర్యాలు అంబేద్కర్ ఇచ్చినవే అని ఈ అగ్రకుల సంఘాలు ఎక్కడా చెప్పటం లేదన్నారు. పైగా దళిత మహిళలపై జరిగే అకృత్యాలపై ఈ సంఘాలు పోరాటం చేయవన్నారు. శ్రామిక మహిళలని నిర్లక్ష్యం చేసి, మహిళా దినోత్సవాన్ని సెలబ్రిటీల దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. హిందూ వివాహ చట్టం-1955, హిందూ వారసత్వ చట్టం-1956, హిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ యాక్ట్-1956, హిందూ మైనారిటీ మరియు గార్డియన్‌షిప్ చట్టం-1956 లు హిందూ కోడ్ బిల్లుల్లో భాగమన్నారు. ఈ సంస్కరణలే వరకట్న నిషేధ చట్టం -1961, సమాన వేతన చట్టం - 1976 అమలుకు దారితీశాయన్నారు. భారతదేశంలో పుట్టిన ప్రతి మహిళ అంబేద్కర్ తమకు చేసిన మేళ్ళు గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వేలూరి శ్రీనివాస రావు తదితరులు ప్రసంగించారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - చీరాల : సాధించాలనే తపన ఉండాలి కానీ మహిళలు అన్నిరంగాల్లో దూసుకెళ్లొచ్చుని,తనకు పెళ్ళై ఇద్దరు పిల్లలు పుట్టాక ఉద్యోగం సాధించానని ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి షేక్ రిహానా అన్నారు. చీరాల రైట్ హాస్పిటల్,వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి రిహన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రైట్ హాస్పిటల్ మహిళల కోసం ఉచిత రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించటం గొప్ప విషయమన్నారు. ఉచిత వైద్య సేవలు అందిస్తున్న రైట్ హాస్పిటల్ యాజమాన్యాన్ని సిబ్బందిని రిహానా అభినందించారు. ఈ క్యాంపులో 130 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు ప్రశాంత్,నాగూర్,ప్రత్యూష,శ్రావణ్ కుమార్ సిబ్బంది జాబిల్లి,నబి,రాణి, సాయి,వీరేంద్ర, శివకుమార్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వల్లంభట్ల వెంకటేశ్వర్లు,కార్యదర్శి మల్లికార్జున,పోలిశెట్టి శ్యాంసుందర్, జగదీష్, సురేష్ బాబు,శివకుమార్, సత్యన్నారాయణ,జయచంద్ర,నంబూరి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## కొనకనమిట్లలో....

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏపీఎం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల ఉద్యోగులనుఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్వి ఈ పి ఏపీఎం ఇందిర ఎల్సి నాగభూషణం సీసీలు వేల్పుల ఎర్రా రామయ్య రాజయ్య వెంకటరెడ్డి సురభయ్య ఎంఎంఎస్ అధ్యక్షురాలు సప్ప అకౌంటెంట్ నాగమణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో..

విశాలాంధ్ర-కనిగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో కెవిఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ మహిళలు, పురుషులతో పాటు సమాన హక్కులు పొందేందుకు మహిళ దినోత్సవం స్ఫూర్తి కావాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషుల కంటే దీటుగా పని చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితం స్త్రీతోనే ప్రారంభమవుతుందని స్త్రీనే ఈ

ప్రపంచం సృష్టికర్త. అలాంటి స్త్రీని గౌరవించాల్సిన బాధ్యత అందరిదని అన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. మహిళా డాక్టర్ లను, హెల్త్ సూపర్ వైజర్ లను, నర్సులను, అటెండర్లను, ఆయాలను,పనిచేసే మహిళలను శాలువ పూల దండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎ పి మెడికల్ కౌన్సిల్ మెంబెర్,డాక్టర్ పెరుగు మురళి కృష్ణ,కో అప్షన్ మెంబెర్ లింకన్, కౌన్సిలర్ ఎస్ కె షఫీయా ఆజాద్,డాక్టర్ టి. చక్రవర్తి,హెడ్ నర్సు యం. మునింద్రమ్మ,స్టాఫ్ నర్సు ఈశ్వరమ్మ,రేడియో గ్రాఫర్ శ్రీదేవి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,కమర్లపూడి లక్ష్మి మోహన్,నాగమణి, మన్సూర్, గృహ సారథులు నాగూరబీ,భారతి, షకీలా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిడమానూరులో...

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలో నిడమానూరులో శుక్రవారం హెల్ప్ టిఐ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వాలంటీర్ ఎం దివ్య అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ప్రస్తుతం ముందంజలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టిఐ సిబ్బంది ఏఎన్ఎం రాధమ్మ, ఓఆర్ డబ్లు ఎం.మల్లేశ్వరి, పిఇఎస్ నాగలక్ష్మి, సుభాషిణి,వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- గోరంట్ల సుబ్బారావు

విశాలాంధ్ర - చీరాల : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యశాలకు వచ్చే ప్రజలకు భరోసా కల్పిస్తూ వారికి ఆరోగ్య రక్షణ కల్పించాలని డాక్టర్ గోరంట్ల సుబ్బారావు అన్నారు. పట్టణ పరిధిలోని చర్చి రోడ్డు,మజీద్ సెంటర్ ఎదురు నూతనంగా శుక్రవారం ప్రారంభించిన జివిఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ గోరంట్ల సుబ్బారావు,డాక్టర్ వి. అమృత ఫాణి,డాక్టర్ బాబు రావు,డాక్టర్ కృష్ణ చైతన్య,డాక్టర్ శ్రావణి,డాక్టర్ గోరంట్ల రాజేష్,డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ కొండలరావు ఇతర ప్రముఖులు హాజరయ్యారు. .ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ గోరంట్ల సుబ్బారావు అమృత హస్తాలతో హాస్పటల్‌ను ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసి వైద్యశాలలో ఉన్న వివిధ విభాగాలను ప్రారంభించారు.వైద్యశాల అధినేత డాక్టర్ పల్లె ప్రదీప్ రతన్, వైద్యశాల ఎండి సాధన రతన్ వైద్యశాలలో ఉన్న వివిధ విభాగాలను వారికి వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోరంట్ల సుబ్బారావు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య రక్షణకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించాలని,మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించాలని సూచించారు.డాక్టర్ అమృత ఫాణి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా హాస్పటల్ యాజమాన్యం కృషి చేయాలని తెలిపారు.డాక్టర్ బాబురావు మాట్లాడుతూ మనకు తల్లిదండ్రులు తరువాత ప్రత్యేక్ష దైవాలు వైద్యులని,వారికి ఒక సమయం అంటూ ఉండదని 24/7 వైద్య వృత్తిలో కొనసాగుతూనే ఉంటారని తెలిపారు. హాస్పటల్ ఎండి సాధన రతన్ మాట్లాడుతూ చీరాల పట్టణంలో కార్పోరేట్ వైద్య సేవలు అందించేందుకు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో జివిఆర్ హాస్పటల్‌ను ప్రారంభించటం జరిగిందని తెలిపారు.జి వి ఆర్ హాస్పటల్ ఎండి డాక్టర్ పల్లె ప్రదీప్ రతన్ మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలు, సూచనలు, సలహాలు అమలు చేసే విధంగా ముందుకు సాగుతామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.వైద్యశాలలో అత్యాధునిక ల్యాబ్,పూర్తి స్థాయిలో అనుభవం కలిగిన నర్సింగ్ సిబ్బంది,సుమారు 20 పడకలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని హాస్పటల్ ఎండి డాక్టర్ పల్లె ప్రదీప్ రతన్, సాధన రతన్‌లు తెలిపారు.

## కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారతదేశ మాజీ రాష్ట్రపతి,భారత రత్న అబ్దుల్ కలాం విగ్రహాన్ని చీరాలలో ఏర్పాటు చేయాలని కోరుతూ వైకా పా ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ కు వినతి పత్రం సమర్పించారు.కలాం చిత్రపటాన్ని బహూక రించారు.ఈ సందర్భంగా విగ్రహ కమిటీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సలాం మాట్లాడుతూ శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా భారత దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని చీరాల మసీదు కూడలి వద్ద ఏర్పాటుకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సలాం,సుభాని, బాజి,కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ హైస్కూల్‌లో క్రీడా పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల : మున్సిపల్ హైస్కూల్‌లో నెహ్రూ యువ కేంద్రం యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో పురుషుల వాలీబాల్,కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు బి.రాజేశ్వరి ప్రారంభించారు. ఈ పోటీలలో వాలీబాల్‌లో మున్సిపల్ హైస్కూల్ విన్నర్స్‌గా,ముత్తాయిపాలెం రన్నర్స్,కబడ్డీలో విన్నెర్స్‌గా బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,రన్నర్స్‌గా బాపట్ల కబడ్డీ టీం గెలిచారు. ఈ పోటీలు నిర్వహణ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కిరణ్మయి దేవిరెడ్డి ఆదేశాల మేరకు,నేషనల్ యూత్ వాలంటరీ శీలం త్రినేత్ర రెడ్డి, పీడీ కత్తి శ్రీనివాసరావు, పూల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల పందెం పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని బోయినవారిపాలెం గ్రామంలో ఉన్న శివాలయం లో చీరాల నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి మద్దులూరి మాల కొండయ్య ప్రత్యేక పూజలు చేశారు.అనంతర దేవాలయానకు రూ. 1,16,000 విరాళం అందజేశారు.దేవాలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వడ్డన చేశారు.తదుపరి శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బోయినవారిపాలెం ప్రజలు,స్థానిక టీడీపీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యవసరాల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఇందిరా కాలనీకి చెందిన కొప్పరపు నారాయణమ్మ , పాతూరు కు చెందిన చెరుకూరి వరమ్మకు మహాశివ రాత్రి పండగ సందర్భంగా మదర్ సేవ సమితి ఆధ్వర్యంలో ఎల్ఐ సి నారాయణ ఆర్థిక సహాయంతో బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. మదర్ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఎన్ రసూల్, పసుపులేటి అరుణోదర్, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ గూడూరి అబ్రహం లింకన్, ఏఎంసి డైరెక్టర్ బొట్టు శీను, ఆర్ఎంపి డాక్టర్ డి చెంచులు, ఆర్యవైశ్య నాయకులు వాగిచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి: టీచర్స్ గిల్డ్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు: దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ గత నెలలో శాసనమండలిలో చర్చించిన సమస్యలను ప్రభుత్వం చివరి క్యాబినెట్ సమావేశంలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏపి టీచర్స్‌గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎయిడెడ్ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల జీవ విడుదల చేయాలని, ప్రభుత్వంలో విలీనమైన 3000 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సర్వీస్ కేటాయించాలని, ప్రస్తుతం సర్వీస్ లో పనిచేయుచున్న 2250 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని కోరారు.

## ఇరువురి వివాదాల్లో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి టౌన్ రెడ్డిపాలెం కాలనీ పనులు చేయుచున్న కమ్మరి శ్రీనివాస్ చారి తండ్రి విటల్ మరియు మానేపల్లి సత్యనారాయణ తండ్రి వీరబ్రహ్మం అనువారులు పై కాలనీ వద్ద రూము రెంటుకు తీసుకొని కూలి పనులు చేసుకుంటూ ఉంటున్నట్లు తేదీ 4/3/2024న సుమారు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇరువురు మద్యం సేవించివారి రూమ్ వద్ద గొడవ జరిగి నిందితుడు కమ్మరి శ్రీనివాసాచారి మానేపల్లి సత్యనారాయణ అను అతనిని తలమీద రాళ్లతో కొట్టినట్లు రక్తగాయము అవ్వగా ఇరుగుపొరుగు వారు వచ్చి గాయపడిన వ్యక్తిని ఒంగోలు జిజిహెచ్ ఆసుపత్రి నందు చేర్పించినట్లు,వాళ్ళ మేస్త్రి అయిన గొరెడ్డి కృష్ణారెడ్డి ఇచ్చిన వాంగ్మూలం మేరకు చీమకుర్తి పీఎస్ నందు కేసు నమోదు చేయగా శతకాత్రుడు చికిత్స పొందుతూ తేదీ 6/3/2024 సుమారు రాత్రి19 :23 గంటల కు మరణించినట్లు ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రి వారు ఇచ్చిన మరణ సమాచారం మేరకు చీమకుర్తి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-కురిచేడు : నేడు ఉదయం తొమ్మిది గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ మండల అధికారి సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. కురిచేడు ఆవుల మంద సబ్ స్టేషన్‌లో మెయింటినెన్స్ నిమిత్తము విద్యుత్తు ఆపుతున్నట్లు మండల ఏవి సుబ్బారెడ్డి తెలిపారు. ప్రజలందరూ గమనించి సహకరించాలని కోరారు.

## పంచముఖి రుద్రాక్షలు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : శివరాత్రి పర్వదినం పంచముఖ రుద్రాక్షలను బిజెపి రాష్ట్ర యువ మోర్చా ట్రెజరర్ కృష్ణ చైతన్య శివాలయాల్లోని భక్తులకు పంపిణీ చేశారు.రుద్రాక్ష పంపిణీ కార్యక్రమం కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా వారణాసి నుంచి తెప్పించిన పంచముఖ రుద్రాక్షలను జిల్లాలో పలు శివాలయంలో భక్తులందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముల్లోకాలు ఏలే ఈశ్వరుడు అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని తెలిపారు. యువమోర్చా జిల్లా అధ్యక్షుడు నాశన మణికుమార్ మాట్లాడుతూ ఆ పరమశివుని ఆశీస్సులతో దేశంలో బిజెపి పాలన సుభిక్షంగా సాగాలని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవ్వాలని కోరుకుంటూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆ ఈశ్వరుడు అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలన్నారు. రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి మిరపకాయల సుబ్బారావు, బిజెపి కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని నిజాంపట్నం, గోకర్ణమఠం,కొత్తపాలెం గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఓం నమఃశివాయ..హరహర మహాదేవ...శంభో శంకర...అంటూ శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి.ఈ సందర్భంగా వేకువ జాము నుంచే భక్తులు ఆయా శివాలయాల వద్దకు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శివాలయాలను రంగురంగు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవదాయ శాఖ ఈఓ కాపూరు శ్రీనివాసరావు అన్ని ఏర్పాట్లను చేసి పర్యవేక్షించారు.నిజాంపట్నం,గోకర్ణమఠం శివాలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిజాంపట్నం ఎస్సై శ్రీనివాసరావు పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.నిజాంపట్నం,గోకర్ణమఠం శివాలయాలను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు,ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, హరనాథ్ బాబు సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు,అభిషేకాలు నిర్వహించారు.

## అన్నదానం

విశాలాంధ్ర-చీమకుర్తి: ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం రామతీర్థం లోని శ్రీ యోగి వేమన రెడ్ల సేవా సమితి సత్రంలో మహాశివ రాత్రి పర్వదినం ను పురస్కరించుకొని పరమేశ్వరుని దర్శనానికి వచ్చే భక్తులందరికీ విరివిగా అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ యోగి వేమన రెడ్ల సేవా సమితి అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి తమ చేతుల మీదగా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబటి వీరారెడ్డి మాస్టర్, గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి,సంఘన బక్కిరెడ్డి,ఇలవల విజయ మోహన్ రెడ్డి, బారెడ్డి ప్రసాద్ రెడ్డి, పోకూరి రామకృష్ణారెడ్డి,బడే అయ్యప్ప రెడ్డి, గంగిరెడ్డి పెద్ద వెంకటరెడ్డి,చినపరెడ్డి కోటిరెడ్డి,సుబ్బారెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

## థర్డ్ క్లాస్ మెజిస్ట్రేట్‌లుగా పంచాయతీ కార్యదర్శులు నియామకం

విశాలాంధ్ర-తర్లుపాడు : గ్రామాల్లో జరిగే చిన్న చిన్న క్రిమినల్ కేసులు సివిల్ కేసులో పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం థర్డ్ క్లాస్ మేజిస్ట్రేట్ లు గా గ్రామ పంచాయతీ కార్యదర్శులను జీవో నెంబర్ 236 ద్వారా నియమకం చేపట్టింది ఈ జీఓ ప్రకారం గ్రామపంచాయతీలో జరిగే సివిల్ మరియు క్రిమినల్ కేసులను గ్రామపంచాయతీ కార్యదర్శులు తీర్చునిస్తారు వీరికి సహాయంగా గవర్నమెంట్ ప్లీడర్లుగా వీఆర్వోలను నియమించడం జరిగింది పంచాయతీ కార్యదర్శులకు మరియు వీఆర్వోలకు ఈనెల 10వ తేదీ నుంచి దశలవారీలుగా జిల్లా కోర్టులో పది రోజులపాటు శిక్షణను ఇవ్వనున్నారు.

## ఇళ్ల పట్టాలు పంపిణీ

**విశాలాంధ్ర-ఒంగోలు:** ఇళ్ల పట్టాలు ఇవ్వకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పడం జరిగిందని, ఇళ్ల పట్టాలతోపాటు దంపతులకు వస్త్రాలు కూడా పెట్టి ఇల్లు పట్టాలు ఇస్తున్నామని ఒంగోలు ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో ఇళ్ల పట్టాల పంపిణీ ఒక పండుగ వాతావరణం నెలకొంది. పేదవాడి కళ్లలో సంతోషం వెలుగులు నింపింది. 6డివిజన్ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమానికి బాలినేని శ్రీనివాస రెడ్డి , సతీమణి బాలినేని శచీదేవి హాజరై పట్టాలు అందజేశారు. 9 నెలల్లో అన్ని వసతులతో కూడిన టౌన్‌షిప్ ఏర్పాటు చేస్తామని బాలినేని తెలిపారు. మీకు ఇచ్చే స్థలం విలువ సుమారు పది లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. పట్టాలు ఇస్తుంటే టిడిపి నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ఇళ్ళ పట్టాలు ఇవ్వలేరని టీడీపీ నాయకులు ఆరోపణలు చేశారని,ఇప్పుడు చేసి చూపిస్తుంటే చాలా దూరంలో ఇస్తున్నారని.. ఇవి దొంగ పట్టాలు అని టిడిపి మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆరోపించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఇవి దొంగ పట్టాలు అని నిరూపిస్తే నేను రాజకీయాల నుండి తప్పుకుంటానని,ఇవి ఒరిజినల్ పట్టాలు అయితే నువ్వు రాజకీయాల్లో నుండి తప్పుకుంటావా అని సవాల్ విసిరారు. మీ ఐదు సంవత్సరాల రాజకీయ జీవితంలో ఒక పట్టా అన్న ఇచ్చావా అని ప్రశ్నించారు. ఇళ్ల పట్టాలు ప్రజలకు దూరంగా ఇస్తున్నారని ఆరోపణలు చేయటం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పుడు ఇస్తున్న ఇళ్ల పట్టాలు కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయని గతంలో టిడ్కో ఇళ్లు కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో ఉన్నాయని తెలుసుకోవాలని బాలినేని తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**విశాలాంధ్ర-ఒంగోలు:** త్వరలో జరగబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను ప్రకాశం జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఒంగోలు టు టౌన్ సీఐ జగదీష్ శుక్రవారం ఒంగోలులోని గోపాల్ నగరం, కమ్మపాలెం మరియు ఇస్లాం పేట ప్రాంతాల్లో కేంద్ర పోలీసు బలగాలు, సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎన్నికల్లో ప్రజలు అధైర్య పడకుండా నిర్భయముగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సంసిద్ధంగా సన్నద్ధంగా ఉందని, ఎన్నికలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## రాఘవరెడ్డి కలిసిన టీడీపీ నాయకులు

**విశాలాంధ్ర-పామూరు :** ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు 2024లో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట రాఘవరెడ్డిలు మహాశివ రాత్రి పర్వదినమున పురస్కరించుకొని గురువారం కనిగిరి నియోజకవర్గానికి విచ్చేసి భైరవకోన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలను దర్శించుకున్నారు. వారికి కనిగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వాగతం పలికి శాలవతో సత్కరించారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రామయ్య, తెలుగు యువత నాయకులు బొల్లా నరసింహారావు చౌదరి, యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, పందిటి హరీష్, ఇర్రి కోటిరెడ్డి, పువ్వాడి రామారావు, పోక వినోద్ కుమార్, షేక్ కాజా రహమతుల్లా,ఆర్ఆర్ రఫీ, ఫిష్ రహంతుల్లా, శేష మోషే, గోళ్ళ వీరబాబు, మండ్లా మల్లికార్జున, మాండ్ల రమణయ్య ఉన్నారు.

## ఉత్తమ అంగన్వాడీ కార్యకర్తగా అతహర్‌లి

**విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం :** మండల పరిధిలోని చందోలు పంచాయతీ పరిధిలోని నదిముల్లపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్న అతహర్ కు ఉత్తమ ప్రశంస పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఆమెను ఆర్డీవో గంధం రవీందర్, సిడిపిఓ శైలజ, సూపర్వైజర్ అరుణ కుమారి తదితరులు ఘనంగా సన్మానించారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

**విశాలాంధ్ర-కనిగిరి :** మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో వుండి అభివృద్ధి సాధించాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఒంగోలు స్పందన హాలులో కనిగిరి పట్టణ సమాఖ్య ప్రతినిధులు, కనిగిరి మెప్మా మహిళ సిబ్బందికి ప్రతిభా పుంస్కారాలను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు.ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా మహిళల పేరుతో అమలు జరుగుతున్నాయని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం అందించే చేయూతతో రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు పాపసాని మాలతి, ఆర్పీలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ఐ కిడ్స్ పాఠశాలలో...

**విశాలాంధ్ర-కనిగిరి :** కనిగిరి హై కిడ్స్ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కనిగిరి వైస్ చైర్మన్ పులి శాంతి ,జన విజ్ఞాన వేదిక కార్యదర్శి గయాజ్ , గురవాజి పేట యంపిపి యస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షహతాజ్ ను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణి స్తున్నారని,అలాగే చిన్నారులును చిన్నతనం నుండే విలువలతో పెంచాలని,మంచి జ్ఞానము కలిగించే పాఠశాలలో చదివించాలని,మంచి సమాజ నిర్మాణం కొరకు కృషి చేయాలని సూచించారు.మహిళా దినోత్సవం సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పాఠశాల డైరెక్టర్ రజియా, షరీఫ్ టీచర్లు వరలక్ష్మి,ఉషారాణి ,గీతా, జబీనా,ప్రియ దర్శిని,కనకదుర్గ, అమరేస్వరీ,పాల్గొన్నారు.

### ఎంపీడీవో కార్యాలయంలో...

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వెలిగండ్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రామన మహాలక్ష్మిను మహిళా ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె భర్త మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రకాలు పురోగతి సాధించారని సమాజం మార్పు చెందాలంటే మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవస్థలలో మహిళలు శరవేగంగా అభివృద్ధి సాధించాలని చదువుకోవడం ద్వారా ఈ విధ మైన పురోగతి సాధించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగూర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి విజయ భాస్కర్‌రెడ్డి, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పాత బస్టాండ్‌లో...

**విశాలాంధ్ర - బాపట్ల :** ఆర్థిక,రాజకీయ,సామాజిక రంగాలలో మహిళలు మరింతగా రాణించటం ద్వారా సంపూర్ణ సాధికారిత సాధించగలుగుతారని సత్యశోధన సామాజహిత భావ ప్రకటనా సంస్థ అధ్యక్షులు, న్యాయవాది తమలపాకుల భాస్కరరావు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా సంస్థ తరుపున ప్రతినిధులతో కలిసి పాత బస్టాండ్‌లో మహిళలకు స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో మహిళలకు ఓటు హక్కు ఉండేది కాదన్నారు. అంబేద్కర్ రాజ్యంగ రచనలో ఎంతో ముందు చూపుతో వారికి ఓటుహక్కును కల్పించారని తెలిపారు. సంస్థ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ మాట్లాడుతూ మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు కల్పిస్తే పురుషులకు మించి మహిళలు రాణిస్తారని 2500 సంవత్సరాల క్రితమే గౌతమ బుద్ధుడు స్త్రీ స్వేచ్ఛపై ప్రబోధించారు అని గుర్తు చేశారు. మహిళా దినోత్సవాన్ని నిర్వహించటం మహిళల పట్ల పురుషులు వ్యవహరించాల్సిన బాధ్యతను సూచిస్తుందని పేర్కొన్నా రు. సంస్థ సభ్యులు గేరా ఆనంద్, కిషోర్,ముత్యాల రామకృష్ణ,అరిగెల పద్మావతి,గేర రమేష్ పాల్గొన్నారు.

## కేదారేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు

**విశాలాంధ్ర-తర్లుపాడు :** మండలంలోని కేతగుడిపి గ్రామంలో వెలసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత కేదారేశ్వర స్వామినిమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి దంపతులు, గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తనయుడు డాక్టర్ అన్నా కృష్ణచైతన్య శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయంలో ప్రత్యేక, పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు మాగుంట రాఘవరెడ్డి ని, అన్నా కృష్ణ చైతన్యని సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. గ్రామ సర్పంచి దూదేకుల పెద్ద మస్తాన్, పలువురు నాయకులు, ఆలయం నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామికి వేగేశన ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర - బాపట్ల :** పట్టణంలోని 12వ వార్డు శివన్నారాయణపురంలో వెంచేసయున్న శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ టీడీపీ,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనతరం అప్పికట్ల గ్రామంలో వెంచేసియున్న శ్రీ గంగ పార్వతి సమేత ఓంకార లింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుబిక్షంగా ఉండాలని వారి చేసే రంగాల్లో రాణించాలని దైవాన్ని కోరారని తెలిపారు.

## ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులపై వడ్డీ మాఫీ

**విశాలాంధ్ర-కనిగిరి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్ నెం. 35 ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో అన్ని నగర పాలక, పురపాలక సంఘాలలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల విషయంలో 2023-24 సంవత్సరం వరకు ఉన్న బకాయిలు పన్నుపై విధించిన వడ్డీని ఏక మొత్తంలో పన్నులు చెల్లించినచో ప్రభుత్వం వడ్డీ తీసివేయుట జగురుతుందని మునిసిపల్ కమీషనర్ టి.వి. రంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కనిగిరి పురపాలక సంఘం గృహ యజమానులు అస్తిపన్ను, ఖాళీ జాగా పన్నుల కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ నందు బిల్లులు చెల్లించాలన్నారు. ఆదివారం, సెలవు దినాలలో కూడా పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండా ఆన్ లైన్ ద్వారా సచివాలయం, నెట్ బ్యాంకింగ్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

## దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిగా గోరంట్ల రవికుమార్

**విశాలాంధ్ర-తాళ్లూరు :** దర్శి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిగా హర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా గోరంట రవికుమార్ కు దర్శి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు, బీసీ నాయకులు, ఎస్సీ నాయకులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.